TELANGANA RISING 2047

RNI.No. TELTEL/2010/32434

# అన్వేషనేత్రం

ఎడిటర్ : గొల్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక : 70 | శుక్రవారం 10 జులై 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00



గగన్‌యాన్ యాత్రకు

## ఆస్ట్రేలియా ఊతం..

భారతదేశపు మొట్టమొదటి మానవసహిత అంతరిక్ష యాత్ర 'గగన్‌యాన్'కు అంతర్జాతీయంగా భారీ మద్దతు లభించింది. ఈ ప్రతిష్ఠాత్మక మిషన్‌కు మద్దతుగా ఆస్ట్రేలియాకు చెందిన కోకోస్ (కీలింగ్) దీవులలో తాత్కాలిక స్పేస్ ట్రాకింగ్ టెర్మినల్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్ ప్రకటించారు.

2



ఢిల్లీలో భారీ జాబ్ స్కాం..

## లక్షల్లో దోచుకున్న కేటుగాళ్లు

ఢిల్లీలో నిరుద్యోగులను విచిత్రమైన తీరులో కేటుగాళ్లు మోసం చేశారు. ఇన్‌కమ్ టాక్స్ శాఖలో ఉద్యోగాల పేరుతో నిరుద్యోగులకు ఈ ముఠా లక్షల్లో టోకరా వేసింది. ఈ భారీ జాబ్ స్కాం రాకెట్‌ను ఢిల్లీ పోలీసులు ఛేదించారు. ఈ కేసులో ముగ్గురు నిందితులను అరెస్ట్ చేశారు. నిందితుల్లో ఇన్‌కమ్ టాక్స్ డిపార్ట్‌మెంట్‌కు చెందిన మాజీ ఉద్యోగి చిరాగ్ అగర్వాల్ కూడా ఉన్నారు.

2



ముగిసిన గడువు.. వాట్సాప్‌నకు

## మరో ఛాన్స్ లేదు: కేంద్ర ప్రభుత్వం

వాట్సాప్ 'యూజర్‌నేమ్' నోటీసుల గడువు ఈరోజు(గురువారం)తో ముగిసిందని కేంద్ర ఐటీ శాఖ కార్యదర్శి ఎస్. కృష్ణన్ వెల్లడించారు. గడువు పొడిగించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వ నోటీసులపై వాట్సాప్ (మెటా) యాజమాన్యం నేడు సమాధానం ఇవ్వనుంది. కేంద్రం అనుమతి ఇచ్చే వరకు భారత్‌లో 'యూజర్‌నేమ్' ఫీచర్‌ను తీసుకురాబోమని వాట్సాప్ స్పష్టం చేసింది. వాట్సాప్‌తో పాటు టెలిగ్రామ్, సిగ్నల్ యాప్‌లకు కూడా కేంద్ర ఐటీ మంత్రిత్వ శాఖ నోటీసులు పంపించింది. వాట్సాప్‌లో ఫోన్ నంబర్ లేకుండా చాట్ చేసుకునే 'యూజర్‌నేమ్' ఫీచర్‌పై కేంద్ర ప్రభుత్వం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది.

2



# 2047 నాటికి 3 ట్రిలియన్ ఎకానమీ లక్ష్యం

- ప్రపంచంలో బెస్ట్ లివింగ్ సిటీగా హైదరాబాద్
- భాగ్యనగరాన్ని కూడా కాలుష్య సమస్య వేధిస్తోంది
- మూసీని ప్రక్షాళన చేయాలని నిర్ణయించాం
- కోర్ అర్బన్ ఏరియాను అభివృద్ధి చేయడానికి ప్రత్యేక పాలసీ
- పరిశ్రమలను ఔటర్ అవతలకు తరలించబోతున్నాం
- ఓఆర్ఆర్ అవతల పరిశ్రమలకు భూములు
- దేశ జీడీపీలో 10శాతం వాటా తెలంగాణ నుంచే
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

వార్త 2లో

తెలంగాణలో బెస్ట్ ఇండస్ట్రియల్ పాలసీ ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఈరోజు(గురువారం)జిల్లా పర్యటనలో భాగంగా సీతారాం పూర్ ప్రీమియర్ ఎనర్జీస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారతదేశ అత్యాధునిక నెక్స్ట్ జెన్ సోలార్ మాడ్యూల్ తయారీ యూనిట్‌ను సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ.. ప్రపంచంలో బెస్ట్ లివింగ్ సిటీగా హైదరాబాద్ ఉందన్నారు. భాగ్యనగరాన్ని కూడా కాలుష్య సమస్య వేధిస్తోందని చెప్పారు. మూసీని ప్రక్షాళన చేయాలని నిర్ణయించామన్నారు. కోర్ అర్బన్ ఏరియాను అభివృద్ధి చేయడానికి ప్రత్యేక పాలసీ రూపొందించనున్నట్లు వెల్లడించారు.








ప్రజల గుండెల్లో నిలిచిన సేవమూర్తి... పేదల కన్నీటిని తుడిచే ఆపద్బాంధవి... గిరిజనుల గుండె చప్పుడు... బలహీన వర్గాల అండదండ...ఆకలి తెలిసిన హృదయం...ఆవేదన అర్థం చేసుకునే మనసు...అవసరంలో ఉన్న ప్రతి కుటుంబానికి భరోసాగా నిలిచే సేవ తపన...

గౌరవ పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి శ్రీమతి సీతక్క గారికి జన్మదిన శుభాకాంక్షలు!




అణగారిన వర్గాల హక్కుల కోసం నిరంతరం కృషి చేస్తున్న పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు..

# 2047 నాటికి 3 ట్రిలియన్ ఎకానమీ లక్ష్యం

ప్రపంచంలో బెస్ట్ లివింగ్ సిటీగా హైదరాబాద్

భాగ్యనగరాన్ని కూడా కాలుష్య సమస్య వేధిస్తోంది

మూసీని ప్రక్షాళన చేయాలని నిర్ణయించాం

కోర్ అర్బన్ ఏరియాను అభివృద్ధి చేయడానికి ప్రత్యేక పాలసీ

పరిశ్రమలను ఔటర్ అవతలకు తరలించబోతున్నాం

ఓఆర్ఆర్ అవతల పరిశ్రమలకు భూములు

దేశ జీడీపీలో 10శాతం వాటా



తెలంగాణ నుంచే

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

రంగారెడ్డి, అన్వేషనేత్రం ప్రతినిధి

తెలంగాణలో బెస్ట్ ఇండస్ట్రియల్ పాలసీ ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఈరోజు(గురువారం)జిల్లా పర్యటనలో భాగంగా సీతారాంపూర్ ప్రీమి యర్ ఎనర్జీస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారతదేశ అత్యాధునికి నెక్స్ట్ జెన్ సోలార్ మాడ్యూల్ తయారీ యూనిట్‌ను సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ.. ప్రపంచంలో బెస్ట్ లివింగ్ సిటీగా హైదరాబాద్ ఉందన్నారు. భాగ్యనగరాన్ని కూడా కాలుష్య సమస్య వేధిస్తోందని చెప్పారు. మూసీని ప్రక్షాళన చేయాలని నిర్ణయించామన్నారు. కోర్ అర్బన్ ఏరియాను అభివృద్ధి చేయడానికి ప్రత్యేక పాలసీ రూపొందించనున్నట్లు వెల్లడించారు. పరిశ్రమలను ఔటర్ అవతలకు తరలించబోతున్నామని సీఎం తెలిపారు. ఓఆర్ఆర్ అవతల పరిశ్రమలకు భూములు కేటాయిస్తామన్నారు. మధ్య పారిశ్రామికవాడలు ఏర్పాటు కానున్నాయన్నారు. అవతల అగ్రి ఎకానమీ డెవలప్ చేస్తున్నామని చెప్పారు. 2034 నాటికి 1 ట్రిలియన్ ఎకానమీ లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. 2047 నాటికి 3 ట్రిలియన్ ఎకానమీ చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. దేశ జీడీపీలో 10శాతం వాటా తెలంగాణ నుంచే ఉండాలన్నారు. బ్లూకాలర్ ఎంప్లాయిస్‌లో కొత్త స్కిల్స్ పెంచేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. యువతలో నైపుణ్యాభివృద్ధి కోసమే స్కిల్ వర్సిటీని ఏర్పాటు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

## గగన్‌యాన్ యాత్రకు ఆస్ట్రేలియా ఊతం..

### కోకోస్ దీవుల్లో తాత్కాలిక స్పేస్ ట్రాకింగ్ టెర్మినల్

మెల్‌బోర్న్, అన్వేషనేత్రం ప్రతినిధి

భారతదేశపు మొట్టమొదటి మానవసహిత అంతరిక్ష యాత్ర 'గగన్‌యాన్'కు అంతర్జాతీయంగా భారీ మద్దతు లభించింది. ఈ ప్రతిష్ఠాత్మక మిషన్‌కు మద్దతుగా ఆస్ట్రేలియాకు చెందిన కోకోస్ (కీలింగ్) దీవులలో తాత్కాలిక స్పేస్ ట్రాకింగ్ టెర్మినల్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్ ప్రకటించారు. మూడు దేశాల పర్యటనలో భాగంగా నిన్న ఆస్ట్రేలియా చేరుకున్న భారత ప్రధాని నరేంద్ర మోదీతో మెల్‌బోర్న్‌లో జరిపిన సంయుక్త మీడియా సమావేశంలో అల్బనీస్ ఈ విషయాన్ని వెల్లడించారు. ఇరు దేశాల మధ్య పెరుగుతున్న వ్యూహాత్మక, సాంకేతిక బంధానికి ఈ నిర్ణయం అద్దం పడుతోంది.

## ఢిల్లీలో భారీ జాబ్ స్కాం.. లక్షల్లో దోచుకున్న కేటుగాళ్లు

ఢిల్లీ, అన్వేషనేత్రం ప్రతినిధి

ఢిల్లీలో నిరుద్యోగులను విచిత్రమైన తీరులో కేటుగాళ్లు మోసం చేశారు. ఇన్‌కమ్ టాక్స్ శాఖలో ఉద్యోగాల పేరుతో నిరుద్యోగులకు ఈ ముఠా లక్షల్లో టోకరా వేసింది. ఈ భారీ జాబ్ స్కాం రాకెట్‌ను ఢిల్లీ పోలీసులు ఛేదించారు. ఈ కేసులో ముగ్గురు నిందితులను అరెస్ట్ చేశారు. నిందితుల్లో ఇన్‌కమ్ టాక్స్ డిపార్ట్‌మెంట్‌కు చెందిన మాజీ ఉద్యోగి చిరాగ్ అగర్వాల్ కూడా ఉన్నారు. ఐటీ ఆఫీస్ లోపలే నకిలీ ఇంటర్వ్యూలు నిర్వహించి కేటుగాళ్లు బాధితులను నమ్మించారు. ఏకంగా కార్యాలయం ప్రాంగణంలోనే నకిలీ ఇంటర్వ్యూలు, ఓరియంటేషన్ క్లాసులు నిర్వహించడం గమనార్హం. ఢిల్లీ సివిక్ సెంటర్‌లోని ఇన్‌కమ్ టాక్స్ కార్యాలయాన్ని వేదికగా చేసుకుని ఈ నకిలీ నియామకాల పర్వం కొనసాగింది. సోషల్ మీడియాలో నకిలీ ప్రకటనల ద్వారా నిరుద్యోగ యువతను ఈ ముఠా ఆకర్షించింది. ఒక్కొక్కరి నుంచి రూ.1 లక్ష నుంచి రూ.2 లక్షల వరకు వసూలు చేసినట్లు ఢిల్లీ పోలీసులు గుర్తించారు. గతంలో 15 ఏళ్ల పాటు ఐటీ శాఖలోనే పనిచేసిన అనుభవంతో బాధితులను ఆఫీస్ లోపలికి నిందితుడు చిరాగ్ తీసుకెళ్లాడు. నకిలీ వెరిఫికేషన్ ఫాంలు, సర్వీస్ బుక్‌లు చూపించి ఈ ముఠా సభ్యులు నమ్మించారు. అజ్మేరి గేట్ బాధితుడి ఫిర్యాదుతో టెక్నికల్ సర్వైలెన్స్ ద్వారా నిందితులను పోలీసులు పట్టుకున్నారు. నిందితుల నుంచి నాలుగు మొబైల్ ఫోన్లు, బాధితుల నకిలీ పత్రాలు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో ప్రధాన సూత్రధారి కోసం ఢిల్లీ పోలీసులు ముమ్మరంగా గాలిస్తున్నారు.

## ముగిసిన గడువు.. వాట్సాప్‌నకు మరో ఛాన్స్ లేదు: కేంద్ర ప్రభుత్వం

ఢిల్లీ, అన్వేషనేత్రం ప్రతినిధి

వాట్సాప్ 'యూజర్‌నేమ్' నోటీసుల గడువు ఈరోజు(గురువారం)తో ముగిసిందని కేంద్ర ఐటీ శాఖ కార్యదర్శి ఎస్. కృష్ణన్ వెల్లడించారు. గడువు పొడిగించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వ నోటీసులపై వాట్సాప్ (మెటా) యాజమాన్యం నేడు సమాధానం ఇవ్వనుంది. కేంద్రం అనుమతి ఇచ్చే వరకు భారత్‌లో 'యూజర్‌నేమ్' ఫీచర్‌ను తీసుకురాబోమని వాట్సాప్ స్పష్టం చేసింది. వాట్సాప్‌తో పాటు టెలిగ్రామ్, సిగ్నల్ యాప్‌లకు కూడా కేంద్ర ఐటీ మంత్రిత్వ శాఖ నోటీసులు పంపించింది. వాట్సాప్‌లో ఫోన్ నంబర్ లేకుండా చాట్ చేసుకునే 'యూజర్‌నేమ్' ఫీచర్‌పై కేంద్రప్రభుత్వం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ కొత్త ఫీచర్ వల్ల దేశంలో సైబర్ నేరాలు, డిజిటల్ అరెస్ట్ స్కామ్‌లు విపరీతంగా పెరిగే ముప్పు ఉందని ఐటీ శాఖ హెచ్చరించింది. వినియోగదారుల ఫోన్ నంబర్లు దాచిపెడితే నేరస్థులను ట్రాక్ చేయడం కష్టమవుతుందని కేంద్రం ఆందోళన వ్యక్తం చేసింది. తమ ప్రభుత్వానికి పూర్తి సంతృప్తి కలిగే వరకు ఈ ఫీచర్‌ను లాంచ్ చేయొద్దని మెటా సంస్థకు కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. ఇప్పటికే యూజర్‌నేమ్ ఫీచర్ వాడుతున్న టెలిగ్రామ్, సిగ్నల్ యాప్‌లకూ నోటీసులు జారీ చేసింది. టెలిగ్రామ్, సిగ్నల్ యాప్‌ల వివరణ కోసం మరికొంత సమయం కేటాయించినట్లు ఐటీ కార్యదర్శి ఎస్. కృష్ణన్ తెలిపారు. సైబర్ మోసాల అదుపునకు తాము మల్టీ-లేయర్ డిఫెన్స్ సిస్టమ్స్ ఏర్పాటు చేస్తున్నట్లు వాట్సాప్ ప్రతినిధి తెలిపారు. ప్రముఖులు, ప్రభుత్వ ఖాతాల పేర్లను ఇతరులు వాడకుండా ముందే రిజర్వ్ చేస్తామని వాట్సాప్ వివరించింది. దేశంలో వాట్సాప్‌నకు రూ.50 కోట్లకు పైగా యూజర్లు ఉన్నందున భద్రతపై రాజీ పడేది లేదని కేంద్రం స్పష్టం చేసింది. ఇన్‌స్టాగ్రామ్ ప్రకటనలు, టెలిగ్రామ్ పైరసీ వ్యవహారాలపై కూడా కేంద్రం ఇటీవలే నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే.

## పోక్సో కేసులో బండి భగీరథ్‌కు హైకోర్టు బెయిల్




హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

పోక్సో కేసులో నిందితుడిగా ఉన్న బండి భగీరథ్‌కు తెలంగాణ హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. రూ. లక్ష పూచీకత్తుతో పాటు కోర్టు నిర్దేశించిన షరతుల మేరకు బెయిల్ మంజూరైంది. ఈ కేసు విచారణ కొనసాగుతున్న నేపథ్యంలో న్యాయస్థానం కీలక ఆదేశాలు జారీ చేసింది.

## కేసీఆర్ హయాంలో క్రాప్ డ్యామేజ్‌కి ఒక్క రూపాయి ఇవ్వలేదు: భట్టి విక్రమార్క

ఖమ్మం జిల్లా, అన్వేషనేత్రం ప్రతినిధి

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తున్నామని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క (దీష్ప్ఘీఅ ఎఅఅెతీుమ్ఘుతీుఘ) వ్యాఖ్యానించారు. రైతాంగానికి అవసరమైన సహాయ సహకారాలు అన్ని విధాలుగా అందిస్తున్నామని పేర్కొన్నారు. ఈరోజు (గురువారం) ఖమ్మం జిల్లా చింతకాని మండలం లచ్చగూడెంలో డిప్యూటీ సీఎం పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. చింతకాని మండలం జగన్నాధపురం మత్కేపల్లి క్రాస్ రోడ్డులో రైతు ఆశీర్వాద సభ నిర్వహిస్తున్నామని తెలిపారు. రైతు ఆశీర్వాద సభకు సీఎం రేవంత్‌రెడ్డితో పాటు కేబినెట్ మంత్రులు అందరినీ ఆహ్వానించామని పేర్కొన్నారు. పదేళ్ల పాటు పాలించిన బీఆర్ఎస్ రైతు భరోసాకు రూ.75 వేల కోట్లు ఖర్చు చేసిందని మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసాకు కేవలం రెండున్నరేళ్లలో రూ.35 వేల కోట్లను రైతులకు అందజేసిందని చెప్పుకొచ్చారు. కేసీఆర్ హయాంలో క్రాప్ డ్యామేజ్‌కి ఒక్క రూపాయి కూడా ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో రైతుల కోసం పని చేస్తోందని స్పష్టం చేశారు. రైతుభరోసా కింద కేవలం తొమ్మిది రోజుల్లో ఎనిమిది ఎకరాల చొప్పున పూర్తిస్థాయిలో అందరికీ రూ.8759 కోట్లు ఇచ్చామని వెల్లడించారు. రైతు ఆశీర్వాద సభలో మరో రూ.1900 కోట్లు రైతు భరోసాకు తొమ్మిది ఎకరాల నుంచి యాభై ఎకరాల వరకూ విడుదల చేయనున్నామని తెలిపారు. అన్నదాతలు రైతు ఆశీర్వాద సభకు పెద్ద సంఖ్యలో తరలి రావాలని మల్లు భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు.

## మెల్‌బోర్న్‌లో మోదీకి ఘన స్వాగతం.. మార్వెల్ స్టేడియం 'హౌస్‌ఫుల్'

ఇంటర్నెట్ డెస్క్:

ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్న ప్రధాని నరేంద్ర మోదీకి మెల్‌బోర్న్ మార్వెల్ స్టేడియంలో ప్రవాస భారతీయులు ఘన స్వాగతం పలికారు. 'మెల్‌బోర్న్ మీట్స్ మోదీ' పేరిట నిర్వహించిన ఈ కార్యక్రమానికి 30 వేల మందికిపైగా ఎన్ఆర్ఐలు హాజరయ్యారు. దీంతో ఒక్కసారిగా స్టేడియమంతా కిక్కిరిసింది. ఈ సందర్భంగా ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ ఆల్బనీస్.. మోదీని ప్రత్యేకంగా ఆహ్వానించారు. ప్రధాని మోదీ ప్రసంగిస్తూ.. తనకు లభించిన ఆత్మీయ ఆతిథ్యం పట్ల ఆస్ట్రేలియా ప్రజలు, ప్రధాని ఆల్బనీస్‌కు కృతజ్ఞతలు తెలిపారు. సిడ్నీలో గతంలో రెండుసార్లు ప్రవాస భారతీయులను కలిసిన విషయాన్ని ఈ సందర్భంగా స్మరించుకున్నారు మోదీ. అహ్మదాబాద్‌లో ప్రపంచంలోనే అతిపెద్ద క్రికెట్ స్టేడియం ఉంటే, మెల్‌బోర్న్‌లో ఐకానిక్ స్టేడియం ఉందని పేర్కొన్నారు.



అయితే.. నేడు మార్వెల్ స్టేడియంలో అభిమానుల సందడి నెలకొనడంతో 'ఈ షో హౌస్‌ఫుల్.. బ్లాక్‌బస్టర్' అని మోదీ వ్యాఖ్యానించగా.. అక్కడివారు ఒక్కసారిగా హర్షధ్వానాలతో హోరెత్తించారు. 'భారత్-ఆస్ట్రేలియా సంబంధాలు మునుపెన్నడూ లేనంత బలంగా ఉన్నాయి. ఈ బంధాన్ని మరింత దృఢంగా తీర్చిదిద్దడంలో ఎన్ఆర్ఐల పాత్ర కీలకం. మెల్‌బోర్న్‌లోని అనేక ప్రాంతాలు ఇప్పుడు 'మినీ ఇండియా'గా గుర్తింపు పొందుతున్నాయి' అని మోదీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ ఆల్బనీస్ మాట్లాడుతూ.. ప్రధాని మోదీని విజనరీ నాయకుడిగా అభివర్ణించారు. ప్రపంచ దేశాలకు ఆయన స్ఫూర్తిగా నిలుస్తున్నారన్న అల్బనీస్.. మోదీ తమకు ఆప్తమిత్రుడని కొనియాడారు. ఆయన నాయకత్వంలో భారత్ ప్రపంచంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న శక్తిమంతమైన ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందని ప్రశంసించారు.

## కేసీఆర్‌కు నమ్మకం లేకనే హరీశ్‌రావును ఆ పదవి నుంచి తొలగించారు: మంత్రి ఉత్తమ్



హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

మాజీ మంత్రి హరీశ్‌రావుకి ( మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. ఇరిగేషన్‌లో హరీశ్‌రావు నిష్ణాతుడైతే వాళ్ల మామ కేసీఆర్ ఆయనను మంత్రి పదవి నుంచి మొదట్లో ఎందుకు తొలగించారని ప్రశ్నించారు. ఈరోజు (గురువారం) సచివాలయంలో మీడియాతో మంత్రి ఉత్తమ్ చిట్‌చాట్ చేశారు. హరీశ్‌రావుపై కేసీఆర్‌కు నమ్మకం లేకనే మంత్రి పదవి నుంచి తీసేశారని విమర్శించారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్లలో వచ్చే వేసవి వరకు రిపేర్‌లు పూర్తి అవుతాయని తెలిపారు. బ్యారేజీలో డ్యామేజీల మరమత్తులు చేయడానికి తాము చిత్తశుద్ధితో పని చేస్తున్నామని స్పష్టం చేశారు. హరీశ్‌రావు తనకు మంత్రి పదవి ఇవ్వండి అంటున్నారని.. కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి చెప్పినట్లుగా హరీశ్‌రావు తమ పార్టీలో చేరతారా? అని ప్రశ్నించారు. హరీశ్‌రావు వ్యాఖ్యలపై సరైన సమయంలో సవివరంగా సమాధానం చెబుతామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

## సింగరేణి బకాయిలపై అసెంబ్లీలో ప్రశ్నిస్తాం: ఎమ్మెల్యే పాయల్ శంకర్

న్యూఢిల్లీ:

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ కౌంటర్ ఇచ్చారు. తాడిచర్ల-2 గని కేటాయింపు పూర్తిగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కృషి ఫలితమేనని అన్నారు. యూపీఏ-2 ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలోనూ, కేంద్రంలోనూ కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పటికీ తాడిచర్ల-2 బొగ్గు గనిని సింగరేణికి కేటాయించలేకపోయిందని విమర్శించారు. సింగరేణికి మీరేం చేశారని భట్టి విక్రమార్కను ప్రశ్నించారు. తెలంగాణ బిడ్డగా, సింగరేణి కార్మికుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రధాని నరేంద్ర మోదీని ఒప్పించి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఈ గనిని సింగరేణికి కేటాయింపునకు కృషి చేశారని పేర్కొన్నారు. తాడిచర్ల గని కేటాయింపును సింగరేణి కార్మిక సంఘాలు స్వాగతిస్తూ ప్రధాని మోదీ, కిషన్ రెడ్డికి పాలాభిషేకాలు చేస్తున్నాయని తెలిపారు. కార్మికుల్లో వ్యక్తమవుతున్న ఆనందాన్ని, బీజేపీకి వస్తున్న ప్రజాదరణను కాంగ్రెస్ సహించకలేకపోతోందన్నారు. సింగరేణి ఆర్థిక పరిస్థితిపై కూడా పాయల శంకర్ తీవ్ర విమర్శలు చేశారు. 2014 నుంచి 2023 వరకు బీఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణిపై రూ.32 వేల కోట్ల బకాయిలు మోపిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మరో రూ.22 వేల కోట్ల బకాయిలు పెట్టిందని అన్నారు. మొత్తం రూ.55 వేల కోట్ల బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం సింగరేణికి చెల్లించాల్సి ఉందని పేర్కొన్నారు. ఈ పరిస్థితికి బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలే కారణమని వ్యాఖ్యానించారు. సింగరేణి కార్మికులు ఈ రెండు పార్టీల నాయకులను నిలదీయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం సింగరేణికి బకాయిలను ఎప్పుడు, ఎలా చెల్లిస్తుందో స్పష్టంగా వెల్లడించాలని డిమాండ్ చేశారు. రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ఈ అంశాన్ని లేవనెత్తుతామని తెలిపారు. సింగరేణిలో కేంద్ర ప్రభుత్వానికి 49 శాతం వాటా ఉందని, సంస్థ వ్యవహారాల్లో కేంద్రం మరింత చురుకుగా వ్యవహరించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం తన 51 శాతం వాటా పేరుతో సింగరేణి నిధులను దుర్వినియోగం చేస్తోందని ఆరోపించారు. బంగారు గనిలాంటి సింగరేణిని చీకట్లోకి నెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. ఈ అంశంపై ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాసి కేంద్రం పూర్తి స్థాయిలో జోక్యం చేసుకోవాలని కోరనున్నట్లు తెలిపారు. అదే సమయంలో దేశంలోని ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం అధిక నిధులు కేటాయిస్తోందని, రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం అన్ని విధాలా సహకరిస్తోందని పాయల్ శంకర్ పేర్కొన్నారు.

అక్షరనేత్రం




తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్, మరియు గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రివర్యులు
శ్రీమతి ధనసరి అనసూయ (సీతక్క) గారికి జన్మదిన శుభాకాంక్షలు..మీ ప్రజా జీవితం మరింత ఆనందదాయకంగా ఉండాలని మనసు పూర్తిగా కోరుకుంటూ.. మీరు ఇంక మరి ఎన్నో ఆనందకరమైన పుట్టిన రోజు వేడుకలు జరుపుకోవాలి అని కోరుకుంటున్నాను????????
మీ.
శ్రీమతి చింతల నిర్మల గోవర్ధన్ రెడ్డి గారు.
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మహిళ వైస్ ప్రెసిడెంట్



రంగారెడ్డి జిల్లా సీతారాంపూర్‌లో ఏర్పాటు చేసిన ప్రీమియర్ ఎనర్జీస్ సోలార్ మాడ్యూల్ తయారీ యూనిట్‌ను గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు ప్రారంభించారు.
ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారు, శాసనమండలి చీఫ్ విప్ శ్రీ పట్నం మహేందర్ రెడ్డి గారు, ప్రభుత్వ సలహాదారు శ్రీ రామకృష్ణారావు గారు, ఎమ్మెల్యేలు శ్రీ కాలె యాదయ్య గారు, శ్రీ మనోహర్ రెడ్డి గారు, టీజీఐఐసీ (౧+××జ) చైర్మన్ శ్రీమతి నిర్మల జగ్గారెడ్డి గారు, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటిన ఎమ్మెల్యే శ్రీమతి యశస్విని రెడ్డి గారు..

తొర్రూరు పట్టణంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వనమహోత్సవ కార్యక్రమంలో పాలకుర్తి శాసనసభ్యులు శ్రీమతి యశస్విని రెడ్డి గారు ముఖ్య అతిథిగా పాల్గొని మొక్కలు నాటారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. హరిత తెలంగాణ లక్ష్య



సాధనలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు..ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్, లయన్స్ క్లబ్ సభ్యులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు, విద్యార్థులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు..



## ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు నా నమస్కారం..




జిల్లా లోని అన్ని మండలాల లోని మండల అధ్యక్షులతో అన్ని గ్రామాలలో గ్రామ అధ్యక్షులతో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించాలి..
ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ గారు..
తేదీ : జులై 09 వ తారీకు అనగా గురువారం రోజున మన ప్రియతమా నాయకురాలు ప్రతిక్షణం ప్రజాహితం అయ్యి నిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజల మధ్యన ఉండే గొప్ప నాయకురాలు ములుగు జిల్లా అభివృద్ధి ప్రధాత సమ్మక్క – సరళమ్మ ల ప్రతిరూపం మన ఆడబిడ్డ రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి �డ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు గౌరవనీయులు శ్రీమతి ధనసరి అనసూయ సీతక్క గారి 55 వ పుట్టినరోజు సందర్భంగా ఋా= ఫంక్షన్ హాల్ నందు ఉదయం 10.00 గంటలకు జన్మదిన వేడుకలు నిర్వహించడం జరుగుతుంది అదేవిధంగా నూతనంగా ఎన్నిక కాబడిన ఆత్మ కమిటీ చైర్మన్ �డ డైరెక్టర్ ల



ప్రమాణ స్వీకారం కు హాజరుకనున్నారు కావున ములుగు జిల్లా లోని ...
రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గం, బ్లాక్ కాంగ్రెస్, మండల,గ్రామ నాయకులతో పాటుగా అన్ని అనుబంధ సంఘాల నాయకులు హాజరై ఈ కార్యక్రమం ను విజయవంతం చేయాల్సింది గా కోరుతూ..
మీ..
సోదరులు
పైడకుల అశోక్ గారు
ములుగు జిల్లా
కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు




## జర్నలిస్టుల ప్రాణాలు కాపాడండి ..-మంత్రి దామోదరను కోరిన టీయుడబ్ల్యూజె





**సంగారెడ్డి:జులై9**

తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయుడబ్ల్యూజె) సంగారెడ్డి జిల్లా మహాసభ గురువారం నాడు విజయవంతంగా జరిగింది. జిల్లాలోని ఐదు అసెంబ్లీ నియోజకవర్గాల నుండి దాదాపు 450మంది ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు హాజరయ్యారు. ఈ సభకు రాష్ట్ర వైద్య, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజానర్సింహా ముఖ్య అతిథిగా హాజరు కాగా, మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు గౌరవ అతిథిగా హాజరయ్యారు. ఆరోగ్య పథకం లేక పదేళ్ల వ్యవధిలో రాష్ట్రంలో దాదాపు 645మంది జర్నలిస్టులు అకాల మరణం చెందారని, ప్రస్తుతం ప్రభుత్వ ఉద్యోగులకు అమలు చేస్తున్న క్యాష్ లేస్ హెల్త్ స్కీమ్ ను జర్నలిస్టులకు కూడా అమలు చేసి ఆరోగ్య భద్రతా కల్పించాలని యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కె. విరాహత్ అలీ మంత్రిని కోరగా, ఆయన సానుకూలంగా స్పందించారు. త్వరలో యూనియన్




నాయకత్వంతో సమావేశమై, పథకం రూపకల్పన చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో టీయుడబ్ల్యూజె ప్రధాన కార్యదర్శి కె. రాంనారాయణ, ఉపాధ్యక్షులు ఫైసల్ అహ్మద్, కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు యాదగిరి, విష్ణుప్రసాద్, మాజీ అధ్యక్షులు మల్లికార్జున్ రెడ్డి, యూనియన్ సీనియర్ నాయకులు పానుగంటి కృష్ణ, సిద్దిపేట జిల్లా కార్యదర్శి అరుణ్ తదితరులు పాల్గొన్నారు.



RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్: గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

**సంపాదకీయం...**

# పిఓకెలో హక్కుల హననం

నాలుగు గోడల మధ్య నిర్బంధించి హింసిస్తే పిల్లి కూడా తిరగబడుతుందనేది నికార్సయిన నిజం. పాకిస్తాన్ విషయంలో ఇప్పుడు జరుగుతున్నది అదే. పాక్ ఆక్రమిత కశ్మీర్ (పిఓకె) లోని వనరులను దోచుకోవడమే తప్ప అక్కడి ప్రజల సంక్షేమాన్ని ఏనాడూ పట్టించుకున్న పాపానపోని పాక్ పాలకులు ఇప్పుడు అందుకు మూల్యం చెల్లించుకుంటున్నారు. గత మూడేళ్లుగా పిఓకెలో చోటు చేసుకుంటున్న అల్లర్లు చినికి చినికి గాలివానగా మారి, ప్రజా ఉద్యమంగా



రూపు సంతరించుకుని, పాక్ ప్రభుత్వానికే ఎసరు పెట్టే స్థాయికి చేరుకున్నాయి. అసలే ఆర్థిక సంక్షోభంలో చిక్కుకుని కొన్నేళ్లుగా కాణీ అప్పు పుట్టక దాయాది దేశం అల్లాడుతోంది. దీనికితోడు బలోచిస్తాన్ లోనూ, ఆఫ్ఘన్ సరిహద్దుల్లోనూ ఉగ్రవాదం వేళ్లూనుకుని దేశాన్ని అతలాకుతలం చేస్తున్నాయి.

ఈ పరిస్థితుల్లో గోరుచుట్టుపై రోకటిపోటులా పిఓకెలో తలెత్తిన ప్రజా ఉద్యమంతో పాక్ ప్రభుత్వం దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతోంది. అణచివేతలతో ప్రజా ఉద్యమాలను ఆపలేమన్న వాస్తవాన్ని విస్మరించి సైన్యాన్ని ప్రయోగించి ఉద్యమకారులపై ఉక్కుపాదం మోపాలనుకోవడంతో పరిస్థితి పెనంమీద నుంచి పొయ్యిలోకి పడిన చందంగా మారింది. మొదటినుంచీ వివక్షాపూరిత వైఖరే. పిఓకెలోని జలవిద్యుత్ కేంద్రాల ద్వారా ఏటా 3500 మెగావాట్ల విద్యుదుత్పత్తి అవుతున్నా, ప్రజలనుంచి యూనిట్‌కు 30 రూపాయల పైగానే ముక్కుపిండి వసూలు చేస్తోంది. ఆహార సంక్షోభం పుణ్యమాని తినడానికి చాలినంత గోధుమపిండి కూడా లభించక పిఓకెలోని ప్రజలు ఆకలితో అలమటిస్తున్నారు. ఇది చాలదన్నట్లు 53 సీట్ల పిఓకె లెజిస్లేటివ్ అసెంబ్లీలో 12 సీట్లను కశ్మీర్ శరణార్థులకు కేటాయించినా, ఆ స్థానాల్లో తమకు నచ్చినవారిని, తమ అడుగులకు మడుగులొత్తేవారిని నియమించడం ద్వారా పాక్ ప్రభుత్వం పిఓకెకు ప్రాతినిధ్యం లేకుండా చేస్తోంది. ఇలాంటి వివక్షలపై విసిగిపోయిన ప్రజానీకం మూడేళ్లుగా నిరసనలకు దిగుతుంటే, ఎక్కడికక్కడ అరెస్టులు చేస్తూ, ఎదురుతిరిగిన వారిని కాల్పుల్లో హతమారుస్తూ దమననీతికి పాల్పడుతోంది. పాక్ ప్రభుత్వ అరాచకాలను దునుమాడేందుకు మూడేళ్ల క్రితం విద్యార్థికులు, సామాజికవేత్తలు కలసి జమ్మూకశ్మీర్ అవామీ యాక్షన్ కమిటీ (జెఎఎసి)ని ఏర్పాటు చేసి, ఆందోళనలను ఉధృతం చేశారు. సామరస్య ధోరణితో సమస్యకు పరిష్కారం వెదకవలసిన ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తూ, పిఓకెకు నిత్యావసర వస్తువులు, ఔషధాల సరఫరాను నిలిపివేయడంతో ప్రజలు మరింత భగ్గుమన్నారు. స్వచ్ఛందంగా వీధుల్లోకి వచ్చి నిరసనలకు దిగుతున్నారు. ఈ నేపథ్యంలో 38 డిమాండ్లను ప్రభుత్వం ముందుంచి, వాటిని పరిష్కరించని పక్షంలో ప్రత్యక్ష కార్యాచరణకు దిగుతామని జెఎఎసి హెచ్చరించడంతో పాక్ ప్రభుత్వానికి ఏం చేయాలో దిక్కుతోచడం లేదు. తీవ్ర నిర్బంధాలు, అణచివేతల మధ్య అణగారుతున్న పిఓకె ప్రజానీకం తమను ఆదుకుంటుందేమోననే ఆశతో భారత్‌వైపు చూడటం సహజమే. అయితే, దాయాది దేశాల మధ్య స్వేచ్ఛాయుత వాణిజ్యం ఏనాడో ముగిసిపోయిందన్న విషయాన్ని ఈ సందర్భంగా గమనించాలి. విధానంలో స్వల్ప మోతాదులో జరిగే వాణిజ్యాన్ని.. ఈ మార్గాల గుండా మన దేశంలోకి మాదకద్రవ్యాలు, అక్రమ ఆయుధాలు ప్రవేశిస్తున్నాయన్న కారణంతో భారత ప్రభుత్వం ఏడేళ్ల కిందటే నిలిపివేసింది. పర్యవసానంగా భారత్ నుంచి ఇప్పటికిప్పుడు పిఓకెకు అందే సహాయం ఏమీ లేదన్నమాటే. తాజా పరిణామాల నేపథ్యంలో పిఓకెను భారత్‌లో విలీనం చేసుకోవాలన్న వాదన సైతం వినబడుతోంది. బంగ్లాదేశ్ తరహాలో పిఓకె సైతం పాకిస్తాన్ నుంచి విడివడాలని కోరుకుంటున్నప్పటికీ, తాజా రాజకీయ పరిస్థితులను బట్టి సంయమనం పాటించడమే భారత్‌కు శ్రేయస్కరం. పిఓకెమీదుగా వెళ్తున్న చైనా- పాక్ ఆర్థిక కారిడార్‌ను అస్త్రంగా ఉపయోగించుకుని చైనా కూడా రంగంలోకి దిగే అవకాశం ఉంటుంది. ఈ నేపథ్యంలో పిఓకెలోని ప్రస్తుత పరిస్థితులను భారత్ అంతర్జాతీయ సమాజం దృష్టికి తీసుకువెళ్లి, ప్రపంచ దేశాలముందు పాక్‌ను దోషిగా నిలబెట్టాలి. పిఓకెలో మానవ హక్కులు మృగ్యమవుతున్న అంశాన్ని అంతర్జాతీయ మానవ హక్కుల సంఘానికి నివేదించాలి. మరోవైపు జమ్మూకశ్మీర్‌లో జరుగుతున్న మౌలిక సదుపాయాల విస్తరణ, ప్రజాస్వామ్య ప్రక్రియలు బలోపేతమవుతున్న తీరును కూడా సమర్థవంతంగా వివరించాలి. పాక్ ఆక్రమిత కశ్మీర్ ప్రజలకు న్యాయం జరిగేలా భారత్ తన వంతు పాత్రను పోషించడం ప్రస్తుత పరిస్థితులలో ఎంతైనా అవసరం.

## బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర లాభాలు 23 శాతం వృద్ధి

**ముంబయి :**

ప్రభుత్వ రంగంలోని బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర (బిఒఎం) ఆకర్షణీయ ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్‌తో ముగిసిన రెండో త్రైమాసికం (క్యూ2)లో 23 శాతం




వృద్ధితో రూ.1,633 కోట్ల నికర లాభాలు ప్రకటించింది. మొండి బాకీలు తగ్గడంతో పాటుగా నికర వడ్డీ ఆదాయం పెరగడంతో మెరుగైన ఫలితాలను నమోదు చేయగలిగింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.1,327 కోట్ల లాభాలు ప్రకటించింది. ఇదే సమయంలో రూ.6,017 కోట్లుగా ఉన్న వడ్డీ ఆదాయం.. గడిచిన క్యూలో రూ.7,128 కోట్లకు పెరిగింది. 2025 సెప్టెంబర్ ముగింపు నాటికి బిఒఎం స్థూల నిరర్థక ఆస్తులు (ఎన్‌పిఎ) 1.72 శాతానికి పరిమితమయ్యాయి. గతేడాది ఇదే సమయం నాటికి 1.84 శాతం జిఎన్‌పిఎ నమోదయ్యింది. నికర నిరర్థక ఆస్తులు 0.2 శాతం నుంచి 0.18 శాతానికి తగ్గాయి.

## రెండో రోజూ మార్కెట్లకు నష్టాలు

**ముంబయి :**

చైనా, అమెరికా మధ్య నెలకొన్న నూతన వాణిజ్య ఆందోళనలు, టారిఫ్‌ల పెంపు భయాలు మార్కెట్లను ఒత్తిడికి గురి చేస్తోన్నాయి. భారత ఆర్థిక వ్యవస్థలోనూ ఎలాంటి సానుకూల అంశాలు కానరాకపోవడంతో ఇన్వెస్టర్లు అమ్మకాలకు మొగ్గు చూపడంతో వరుసగా రెండో రోజూ సూచీలు నష్టాలను చవి చూశాయి. బిఎస్‌ఇ సెన్సెక్స్ 297 పాయింట్లు లేదా 0.36 శాతం పతనమై 82,030కు పడిపోయింది. అదే బాటలో ఎన్‌ఎస్‌ఇ నిఫ్టీ 81.85 పాయింట్లు లేదా 0.32 శాతం నష్టంతో 25,145 వద్ద ముగిసింది. బిఎస్‌ఇలో బజాజ్ ఫినాన్స్, ట్రెంట్, టాటా స్టీల్, బిఇఎల్ సూచీలు అధిక నష్టాలను చవి చూడగా.. టెక్ మహీంద్రా, ఐసిఐసిఐ బ్యాంక్, పవర్ గ్రిడ్, హెచ్‌యుఎల్ సూచీలు లాభాలను ఆర్జించిన వాటిలో టాప్‌లో ఉన్నాయి. మిడ్‌క్యాప్ సూచీ 0.75 శాతం, స్మాల్ క్యాప్ 0.89 శాతం చొప్పున నష్టపోయాయి.

# రెండు అమెరికా కంపెనీలకు భారత సంతతి సిఇఒల నియామకం

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్1బి వీసా నియమాలను కఠినతరం చేస్తున్న నేపథ్యంలో అక్కడి కంపెనీలు మాత్రం సిఇఒ స్థానాలకు భారతీయుల వైపే మొగ్గుచూపుతున్నాయి. తాజాగా అమెరికాలోని రెండు పెద్ద కంపెనీలు భారత సంతతికి చెందిన సిఇఒ (చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్)లను నియమించాయి. దీనిలో మొదటి కంపెనీ అమెరికా టెలికాం దిగ్గజం టిమొబైల్, ఈ కంపెనీకి నవంబర్ 1 నుండి 55 ఏళ్ళ శ్రీనివాస్ శ్రీని గోపాలన్ సిఇఒగా బాధ్యతలు చేపట్టనున్నారు. రెండో కంపెనీ చికాగో %ళౌరి% ముంబై: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్1బి వీసా నియమాలను కఠినతరం చేస్తున్న నేపథ్యంలో అక్కడి కంపెనీలు మాత్రం సిఇఒ స్థానాలకు భారతీయుల వైపే మొగ్గుచూపుతున్నాయి. తాజాగా

చందా తెలంగాణ వార్తలు వీడియో వార్తలు సేవ ఆంధ్రప్రదేశ్ వార్తలు ఆధ్యాత్మిక పుస్తకాలు ఆన్‌లైన్ వార్తల వీడియోలు స్థానిక టూర్ ప్యాకేజీలు టిమొబైల్ సిఇఒగా శ్రీనివాస్ ఐఐఎం అహ్మదాబాద్ ఆలుమ్నస్ గోపాలన్, ప్రస్తుతం టిమొబైల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్‌గా పని చేస్తున్నారు. 2020 నుండి కంపెనీని నడిపించిన మైక్ సీవర్ట్, కొత్తగా రూపొందించిన వైస్ చైర్మన్ స్థానంలోకి మారుతున్నారు. టిమొబైల్ తదుపరి సిఇఒగా బాధ్యతలు చేపట్టడం గౌరవంగా భావిస్తున్నానని గోపాలన్ లింక్డ్ఇన్‌లో ప్రకటించారు. వినియోగదారులకు కొత్త రీతిలో సేవలందించడానికి సాహసోపేత మార్పులు చేయడం తనకెంతో ఇష్టమైందని అన్నారు. గోపాలన్ వృత్తి జీవితంలో అనేక దేశాలు, రంగాలలో పనిచేసిన అనుభవం ఉంది. హిందుస్తాన్ యూనిలివర్‌లో మేనేజ్‌మెంట్ ట్రైనీగా ప్రారంభించి, భారతి ఎయిర్‌టెల్, వోడాఫోన్, కాపిటల్ వన్, డాయ్చ్ టెలికాం వంటి కంపెనీల్లో సీనియర్ పాత్రలు నిర్వహించారు. జర్మనీలో మొబైల్ మార్కెట్ షేర్ రికార్డు సాధించి, ఫైబర్ నెట్‌వర్క్‌ను కోట్ల హోమ్‌లకు విస్తరించారు. టిమొబైల్‌లో 5జి, ఎఐ, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ కార్యక్రమాలను నడిపించారు. ఈ సందర్భంగా సీవర్ట్ మాట్లాడుతూ.. గోపాలన్‌ను అత్యంత నై పుణ్యవంతుడు,





అమెరికాలోని రెండు పెద్ద కంపెనీలు భారత సంతతికి చెందిన సిఇఒ (చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్)లను నియమించాయి. దీనిలో మొదటి కంపెనీ అమెరికా టెలికాం దిగ్గజం టిమొబైల్, ఈ కంపెనీకి నవంబర్ 1 నుండి 55 ఏళ్ళ శ్రీనివాస్ శ్రీని గోపాలన్ సిఇఒగా బాధ్యతలు చేపట్టనున్నారు.

రెండో కంపెనీ చికాగో కేంద్రంగా ఉన్న బేవరేజ్ దిగ్గజం మోల్సన్ కూర్స్, దీనికి రాహుల్ గోయల్ (49) అక్టోబర్ 1 నుండి కొత్త సిఇఒగా బాధ్యతలు స్వీకరించనున్నారు. - 'మిత్ర మండలి' అందరినీ నవ్విస్తుంది మరిన్ని కనుగొనండి సాంకేతిక గాడ్జెట్లు ప్రభుత్వ ఉద్యోగాలకు కోచింగ్ ఈ-పేపర్ చందా ఈ-పేపరు అద్భుత అవగాహనతో ఉన్న వ్యక్తి అని పేర్కొన్నారు. %ూశ్రీంశీ =ఝుఽ% - 'మిత్ర మండలి' అందరినీ నవ్విస్తుంది మోల్సన్ కూర్స్ సిఇఒగా రాహుల్ అమెరికాలో బేవరేజ్ దిగ్గజం మోల్సన్ కూర్స్ రాహుల్ గోయల్‌ను అక్టోబర్ 1 నుండి నూతన అధ్యక్షుడు, సిఇఒగా నియమించింది. 49 ఏళ్ళ గోయల్, గేవిన్ హాటర్స్‌లే స్థానంలో బాధ్యతలు చేపడుతున్నారు. భారతీయుడైన గోయల్ మైసూర్‌లో ఇంజనీరింగ్ చదివి, డెన్వర్‌లో బిజినెస్ స్టడీస్ కోసం అమెరికాకు వెళ్లారు. గోయల్‌కు అమెరికా, బ్రిటన్, భారత్‌లో కూర్స్, మోల్సన్ బ్రాండ్లలో అనుభవం ఉంది. మోల్సన్ కూర్స్ బోర్డు చైర్మన్ డేవిడ్ కూర్స్ మాట్లాడుతూ, సిఇఒ వారసత్వ ప్రక్రియ తర్వాత రాహుల్ సరైన అనుభవం, విజన్ సంస్థ తదుపరి వృద్ధికి దోహదం చేస్తుందని స్పష్టమైందని అన్నారు.

RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్: గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

**బిజినెస్..**

## రూపాయి చారిత్రాత్మక పతనం

### డాలర్‌తో పోల్చితే 88.80కు క్షీణత

**ముంబయి :**

అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి విలువ ఆల్‌టైం కనిష్ట స్థాయికి పడిపోయింది. రూపాయి చరిత్రలోనే ఎప్పుడూ లేని స్థాయిలో ఇంట్రాడేలో 88.81కు పతనమయ్యింది. భారత్‌పై అమెరికా వేసిన భారీ టారిఫ్‌లతో దేశీయ ఎగుమతులపై ప్రతికూల ప్రభావం నెలకొనడంతో రూపాయిపై ఒత్తిడి నెలకొందని నిపుణులు పేర్కొన్నారు. మరోవైపు డాలర్ల కొనుగోళ్లకు దిగుమతిదారులు మొగ్గు చూపడం, రూపాయి పతనాన్ని కట్టడి చేయడంలో మోడీ సర్కార్ విఫలం కావడం, స్టాక్ మార్కెట్లలో ఒత్తిడి, ఎఫ్ఐఐలు తరలిపోవడం తదితర పరిణామాలు దేశీయ కరెన్సీని రికార్డ్ కనిష్టానికి నెట్టాయి. ఈ నేపథ్యంలోనే మంగళవారం డాలర్‌తో రూపాయి మారకం విలువ మరో 12 పైసలు పతనమై 88.80కి దిగజారింది. ఫారెక్స్ మార్కెట్‌లో ఉదయం 88.73 వద్ద ప్రారంభమైన రూపాయి విలువ ఓ దశలో 88.81 అత్యల్ప స్థాయికి పడిపోయింది. ఇంతక్రితం సెప్టెంబర్ 30న 88.80 కనిష్ట స్థాయిని తాకింది. ఆ తర్వాత ఈ స్థాయిలో పడిపోవడం ఇదే తొలిసారి. రూపాయి విలువ పతనం అంతర్జాతీయ మార్కెట్‌లో దిగుమతులను భారం చేయనున్నాయి. మరోవైపు విదేశీ చెల్లింపుల భారం పెరిగిపోనుంది.



# జూలై 10 న రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్ ను జయప్రదం చేయండి

### విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

### ఎస్ఎఫ్ఐ,పిడిఎస్యు లో విద్యార్థి సంఘ నాయకులు

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూలై 9 (అన్వేషనేత్రం):**

: జులై 10న వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జరిగే రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్ ను జయప్రదం చేయాలని ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షులు ధనియాకుల శ్రీకాంత్ వర్మ, పిడిఎస్ యు,జిల్లా అధ్యక్షులు పుల్లూరి సింహాద్రి కోరారు. గురువారం జిల్లా కేంద్రంలోని 60 అడుగుల రోడ్డు లో విద్యారంగ సమస్యలను పరిష్కారశీ చేయాలనీ నిరసన వ్యక్తం చేసిన అనంతరం వారు మాట్లాడారు. రాష్ట్రంలో ప్రభుత్వ విద్యా వ్యవస్థ తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాల్సిన సమయంలో విద్యా రంగాన్ని బలహీనపరిచే విధానాలు అమలు అవుతున్నాయి. ప్రభుత్వ పాఠశాలలను క్లస్టర్లుగా విలీనం చేయడం, ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయకపోవడం, ప్రైవేట్--కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీ, విద్యార్థులపై అదనపు ఆర్థిక భారం వంటి సమస్యలు మరింత తీవ్రమవుతున్నాయి. ఈ సమస్యల పరిష్కారం కోసం జూలై




10న రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్ నిర్వహించాలని వామపక్ష విద్యార్థి సంఘాలు పిలుపునిచ్చాయన్నారు. ఈ బంద్ కు విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు విద్యాసంస్థల యాజమాన్యాలు సహకరించాలన్నారు. రాష్ట్రంలో 27 వేల ప్రభుత్వ పాఠశాలలను 4 వేలకు కుదించాలనే ఆలోచనను మానుకోవాలి. విద్యాశాఖకు మంత్రిని కేటాయించాలి.ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు రెండు జతల యూనిఫామ్, పాఠ్యపుస్తకాలు అందించాలి.మధ్యాహ్న భోజన పథకానికి నిధులు పెంచి, అక్షయ పాత్ర, ఇస్కాన్, మన్న సంస్థలకు కాకుండా మహిళా సంఘాలకు అప్పగించాలి..?ప్రైవేట్, కార్పొరేట్ విద్యావ్యాపారాన్ని అరికట్టి, ఫీజు నియంత్రణ చట్టం చేయాలి.

**ఖాళీగా ఉన్న టీచర్, ఎంఈఓ, డిఈఓ మరియు లెక్చరర్స్ పోస్టులను భర్తీ చేయాలి.**

పెండింగ్ స్కాలర్షిప్స్ మరియు ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేసి జీ.ఓ నెం: 7, 8, 9 లను రద్దు చేయాలి.ఇంటర్ కళాశాలలకు మధ్యాహ్న భోజన పథకాన్ని తక్షణమే ప్రారంభించి, నిధులు కేటాయించాలి.అద్దె భవనాలలో నడుస్తున్న పాఠశాలలు, హాస్టల్స్, గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలి.ప్రతి పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్స్ను ఏర్పాటు చేసి ఆధునాతన భవనాలను నిర్మించాలి.విద్యార్థులకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించి, బడి బస్సులు నడపాలి. ఉచిత బస్ పాసులు ఇవ్వాలి.పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్, కాస్మెటిక్ ఛార్జీలు పెంచి, పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి.ప్రతి పాఠశాలకు కరెంట్, ఇంటర్నెట్, తాగునీరు, వంటషెడ్డు, మరుగుదొడ్లు సౌకర్యాన్ని కల్పించాలి..?విద్యాసంస్థలలో ర్యాగింగ్ నిరోధక, డ్రగ్స్ నిరోధక కమిటీలు ఏర్పాటు చేయాలి. ఐసీసీ కమిటీలు నియమించాలి.విద్యాహక్కు చట్టం అమలు చేసి, పేద విద్యార్థులకు 25% ఉచిత ప్రవేశాలు కల్పించాలి.?రాష్ట్రంలో విద్యార్థి సంఘాల ఎన్నికలు నిర్వహించాలి.కాంగ్రెస్ విద్యారంగానికి ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు చేసి, 5 లక్షల విద్యా భరోసా కార్డులు, ఉచిత లాప్టాప్లు అందించాలి. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలలో విచ్చలవిడిగా తెరిచిన పుస్తకాలు, యూనిఫామ్, నోట్బుక్ విక్రయ కేంద్రాలను మూసివేయాలి. ఎన్ ఈ పి 2020 తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయకుండా అసెంబ్లీలో తీర్మానం చేయాలి అనే డిమాండ్లతో ఈ బంద్ జరుగుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు జిల్లా కార్యదర్శి పిడమర్తి భరత్, ఎస్ఎఫ్ఐ నాయకులు ఆకారపు సాయి వెంకట్ మణి సురేష్ గోపి శ్రవణ్ సాగర్ అరుణ్ జానీ తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోనే ఏదైనా సాధ్యం

### ప్రభుత్వ పాఠశాలల్లో విద్య బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుంది

### పటేల్ రమేష్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జులై: 09 ( అన్వేషనేత్రం):**

విద్యతోనే ఏదైనా సాధ్యమని విద్యార్థులు కష్టపడి చదివి తామనుకున్న లక్ష్యాలను చేరుకోవాలని తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని జెడ్పి బాలుర హైస్కూల్లో సూర్యాపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు, 48 వ వార్డు కౌన్సిలర్ వెలుగు వెంకన్న ఆర్థిక సహకారంతో పాఠశాలకు ఫ్యాన్లు, ట్యూబ్ లైట్లు అందజేసే కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ విద్యను బలోపేతం చేసేలా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. రాష్ట్రంలోని గురుకులాల్లో, వసతి గృహాల్లో నాణ్యమైన విద్యతోపాటు విద్యార్థులకు బలమైన పౌష్టికాహారాన్ని అందజేస్తుందన్నారు. రాష్ట్రంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను ఏర్పాటు చేసి విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని వివరించారు. విద్యార్థులు బాగా చదివి మంచి మార్కులు తెచ్చుకొని జిల్లాకు రాష్ట్రస్థాయిలో గుర్తింపు తేవాలన్నారు. ప్రపంచం అనేది ఒక గ్లోబల్ విలేజ్ గా మారిందని అవకాశాలను



ఉపయోగించుకొని అద్భుతాలు సృష్టించాలన్నారు. ఇప్పటికే స్ప్రెడ్ ఇండియా సహకారంతో పాఠశాలల్లో విద్యార్థులకు కావలసిన అన్ని రకాల అవసరాలను తీర్చేలా సహకరిస్తున్నామని గుర్తు



చేశారు. ప్రస్తుతం పాఠశాలకు అవసరమైన డిజిటల్ బోర్డులు, ఎలక్ట్రికల్ బెల్ తో పాటు అవసరమైన సహకారం తప్పకుండా అందిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు వెలుగు వెంకన్న, వల్లాస్ దేవేందర్, పిల్లల రమేష్ నాయుడు, తండు శ్రీనివాస్ గౌడ్, అరవింద్ రెడ్డి,కర్ణాకర్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గోలి పద్మ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# సంక్షేమ వసతి గృహాల్లో ఎస్సీ విద్యార్థుల అవస్థలు.. వెంటనే సదుపాయాలు కల్పించాలి: కెవిపిఎస్

**నల్లగొండ,జూలై 9 (అన్వేషనేత్రం ప్రతినిధి ) :**



ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో ఎస్సీ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున ఆందోళన వ్యక్తం చేశారు. కెవిపిఎస్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థుల సమస్యలపై గురువారం సర్వేలు ప్రారంభించారు. ఇందులో భాగంగా నల్గొండ పట్టణంలోని బీటీఎస్ ఎస్సీ సంక్షేమ వసతి గృహాన్ని పరిశీలించి విద్యార్థుల నుంచి వివరాలు





సేకరించారు.ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ.. విద్యా సంవత్సరం ప్రారంభమై చాలా రోజులు గడిచినా విద్యార్థులకు ఇప్పటికీ నోటుపుస్తకాలు అందలేదని తెలిపారు. గత ఏడు సంవత్సరాలుగా భోజన పళ్లాలు, తాగునీటి గ్లాసులు పంపిణీ చేయకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు.వసతి గృహంలోని గదుల్లో విద్యుద్దీప పంకాలు లేక విద్యార్థులు ఉక్కపోతలో ఇబ్బందులు పడుతున్నారని, స్నానాల గదులకు కిటికీలు లేక అసౌకర్యానికి గురవుతున్నారని చెప్పారు. తాగునీటి కోసం విద్యార్థులు మూడంతస్తుల వరకు నీటిని మోసుకెళ్లాల్సిన పరిస్థితి నెలకొందని, నీటి శుద్ధి యంత్రం చెడిపోయినా మరమ్మతులు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బట్టలు, ట్రంకు పెట్టెలు వంటి కనీస అవసరాలను కూడా ప్రభుత్వం అందించలేకపోయిందన్నారు.బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్య, మెరుగైన వసతి కల్పించాల్సిన సంక్షేమ వసతి గృహాలను ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. విద్యార్థుల భవిష్యత్తుతో నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదని హెచ్చరించారు.

కెవిపిఎస్ ప్రధాన డిమాండ్లు:

విద్యార్థులకు వెంటనే నోటుపుస్తకాలు పంపిణీ చేయాలి.

భోజన పళ్లాలు, గ్లాసులు, బట్టలు, ట్రంకు పెట్టెలు అందించాలి.

అన్ని గదుల్లో విద్యుద్దీప పంకాలు ఏర్పాటు చేయాలి.

స్నానాల గదులకు కిటికీలు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలి.

నీటి శుద్ధి యంత్రాన్ని వెంటనే మరమ్మతు చేయడం లేదా కొత్తది ఏర్పాటు చేయాలి.

జిల్లా వ్యాప్తంగా సంక్షేమ వసతి గృహాల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహించి సమస్యలను తక్షణమే పరిష్కరించాలి. లేనిపక్షంలో విద్యార్థులతో కలిసి కెవిపిఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని పాలడుగు నాగార్జున ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ పట్టణ కార్యదర్శి, జిల్లా సహాయ కార్యదర్శి గాదె నరసింహాతో పాటు గణేష్, మహేష్, వాసు, నరేష్, శ్రీను, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

# చందంపల్లి వద్ద విద్యుత్ వాహనాల ఛార్జింగ్ కేంద్రం ప్రారంభం:

### ప్రభుత్వ విప్,నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

**నల్లగొండ,జులై 8 (అన్వేషనేత్రం ప్రతినిధి) :**

నకిరేకల్ మండలం చందంపల్లి గ్రామ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్



వాహనాల ఛార్జింగ్ కేంద్రాన్ని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యుత్ వాహనాల వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో ఆధునిక ఛార్జింగ్ కేంద్రాల ఏర్పాటు అవసరమని అన్నారు. పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నియంత్రణలో విద్యుత్ వాహనాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతో కేంద్రాన్ని ఏర్పాటు చేసిన నిర్వాహకులను అభినందిస్తూ, సంస్థ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, నిర్వాహకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



# మండలి చైర్మన్ గుత్తాను మర్యాద పూర్వకంగా కలిసిన సీఎస్ సంజయ్ జాజు



**నల్లగొండ, జులై 9 ( అన్వేషనేత్రం ప్రతినిధి):**

తెలంగాణ రాష్ట్ర నూతన ప్రధాన కార్యదర్శి (సీఎస్) సంజయ్ జాజు గురువారం జూబ్లీహిల్స్లోని తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సంజయ్ జాజు, గుత్తా సుఖేందర్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సత్కరించారు. అనంతరం రాష్ట్ర పరిపాలన, శాసన వ్యవహారాలకు సంబంధించిన పలు అంశాలపై ఇరువురు ఆత్మీయంగా చర్చించినట్లు తెలిసింది. ఈ భేటీలో తెలంగాణ శాసన మండలి కార్యదర్శి డా. నరసింహాచార్యులు కూడా పాల్గొన్నారు.

# యాదగిరిగుట్ట పాలకమండలి ప్రమాణ స్వీకారానికి మంత్రి కోమటిరెడ్డికి ఆహ్వానం





**నల్లగొండ,జులై 9 ( అన్వేషనేత్రం ప్రతినిధి ):**

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం పాలకమండలి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డిని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, దేవస్థాన అర్చకులు ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రమాణ స్వీకార కార్యక్రమానికి సంబంధించిన ఆహ్వాన పత్రికను మంత్రికి అందజేసి, వేడుకకు విచ్చేసి విజయవంతం చేయాలని కోరారు. అనంతరం మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి మాట్లాడుతూ, యాదగిరిగుట్ట క్షేత్ర అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు గణనీయమైన నిధులు కేటాయించి అభివృద్ధి పనులను వేగవంతంగా చేపడుతున్నట్లు చెప్పారు. యాదగిరిగుట్టకు వచ్చే ప్రతి భక్తుడికి సులభ దర్శనం, మెరుగైన వసతి, రవాణా తదితర సౌకర్యాలను మరింత విస్తరించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు.

# ఇంటిగ్రేటెడ్ మార్కెట్లు ప్రజలకు అందుబాటులోకి తేవాలి. కొత్తపల్లి రేణుక

### సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ సూర్యాపేట డివిజన్ కార్యదర్శి

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జులై: 09 ( అన్వేషనేత్రం ):**

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కూరగాయల మార్కెట్ లో నిరుపయోగంగా ఉన్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ సూర్యాపేట డివిజన్ కార్యదర్శి కొత్తపల్లి రేణుక ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సీపీఐ (ఎం.ల్)మాస్ లైన్ పార్టీ చేపట్టిన పాదయాత్ర లో భాగంగా పాదయాత్ర చేస్తున్న నాయకులు కూరగాయల మార్కెట్ ను సందర్శించి, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పనులు పూర్తి చేసిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను ఈ రోజు వరకు ప్రజలకు అందుబాటులోకి రాకపోవడం వల్ల రైతులు రోడ్డు పక్కన కూరగాయలు అమ్ముకునే పరిస్థితి ఏర్పడింది అన్నారు. కూరగాయలు కొనుగోలు చేసే వారు పార్కింగ్ స్థలం లేక ఇబ్బందులు పడుతున్నారు అని అన్నారు.దుమ్ము ధూళి ఎక్కువ గా ఉండడంతో కూరగాయలు అమ్మే



రైతులు,కూరగాయాలు కొనే వారు అనేక ఇబ్బందులు పడుతున్నారు.అదే విధంగా మార్కెట్ కి వచ్చే మహిళలు టాయిలెట్ సౌకర్యం, నీళ్ళ సౌకర్యాలు లేక ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందన్నారు. కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి, ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేసి, గత ప్రభుత్వం ఇప్పుడున్న ప్రభుత్వం ప్రజల్ని మోసం చేస్తూ కాలం గడుపుతున్నారు అని అన్నారు.దుమ్ము ధూళి తో పాటు వర్షం వస్తే రైతులు వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారు.రోడ్డుపైన కూరగాయలు అమ్మడం వలన ట్రాఫిక్ కు ఇబ్బంది అవుతుంది అన్నారు.కాబట్టి ఇకనైనా ప్రభుత్వం స్పందించి ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు. ఈ సమస్య పై ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే మా పార్టీ తరపున పోరాటం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర అఖిల్ కుమార్, జిల్లా అధ్యక్షులు భీమనపల్లి ప్రకాష్, పిఓడబ్ల్యూ జిల్లా సహాయ కార్యదర్శి సంతోషిమాత,జిల్లా నాయకులు ఐతరాజు పద్మ, భీమనపల్లి పద్మ,నాగమ్మ, లక్ష్మీ, సాయమ్మ, విజయ్ తదితరులు పాల్గొన్నారు.



అన్వేషనేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక





మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి గారీ జయంతి సందర్భంగా.. ఆయన నాకు వ్యక్తిగతంగా ఎంతో స్ఫూర్తినిచ్చిన మహానేత. ఆయనతో కలిసి పనిచేసిన సందర్భాలు, ఆ సమయంలో ఆయన ఇచ్చిన ప్రోత్సాహం, చూపిన ఆప్యాయత నా జీవితంలో ఎప్పటికీ మరచిపోలేని జ్ఞాపకాలు. నాయకత్వం అంటే ఏమిటో, కార్యకర్తల పట్ల ఆదరణ ఎలా ఉండాలో వైఎస్సార్ గారు తన ఆచరణతో చూపించారు.

పేద, బడుగు, బలహీన వర్గాల

పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన ప్రజానాయకుడు వైఎస్సార్ గారి సేవలు, త్యాగాలు, నాయకత్వం ఎప్పటికీ స్మరణీయమే. ఆయన ఆశయాల సాధనకోసం, ఆయన చూపిన మార్గంలో నడవడం మన అందరి బాధ్యత.

మీ

డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ ..ఇండియన్ నేషనల్ కాంగ్రెస్

## సమగ్ర ఓటరు జాబితా సవరణ ప్రక్రియకు ప్రజలందరూ సహకరించాలి:

ఎస్సి రాష్ట్ర ఉపాధ్యక్షులు అంకూరి నర్సింహా ఎస్సి మోర్చా జిల్లా అధ్యక్షులు బాకీ నర్సింహా





ఈరోజు దేవరకొండ పట్టణంలో చిత్రం ఉదయ్ ఎస్సీ మోర్చా నాయకులు గారి ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం టీటీడీ కళ్యాణమండపం లో జరిగింది ఈరోజు దేవరకొండ పట్టణంలోని పోలింగ్ బూత్ దీూ2 గుండాల అంజయ్య, చిత్రం ఉదేయ్ తో కలిసి ముత్యాలమ్మ బజారు సంతోషి మాత కాలనీ లో ఇంటింటికి తిరిగి ఓటర్ల సమగ్ర సవరణ సర్వేలో పాల్గొని ఓటర్లకు ఎన్యుమరేషన్ ఫారాలను అందజేసిన. ఈ సందర్భంగా బిజెపి ఎస్సి మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు అంకూరి నర్సింహా ఎస్సి మోర్చా జిల్లా అధ్యక్షులు బాకీ నర్సింహా లి మాట్లాడుతూ ప్రత్యేక ఓటర్ల సమగ్ర సవరణ అనే ప్రక్రియ దేశవ్యాప్తంగా జరుగుతుందని దీని ద్వారా ఓటరు జాబితా ప్రక్షాళన జరుగుతుందని అందులో ఉన్నటువంటి చనిపోయిన మరియు రెండు ఓట్లు ఉన్నటువంటి వాళ్ళవి తీసివేసి పూర్తి పారదర్శకంగా ఓటర్ల జాబితాను తయారు చేయడమే ఈ లిసర్ కార్యక్రమం యొక్క లక్ష్యమని తెలిపారు. ఓటర్లు ఎవరు కూడా గందరగోళానికి గురి కావద్దని అలాగే ఈ యొక్క ప్రక్రియలో ఓటర్ మహాశయులందరూ కూడా పూర్తిస్థాయిలో పాల్గొని

## ఓటరు జాబితా సమగ్ర సవరణకు ప్రజలంతా సహకరించాలి: అంకూరి నర్సింహా

**నల్లగొండ,జూలై 9 ( అన్వేషనేత్రం ప్రతినిధి) :**

ఓటరు జాబితా సమగ్ర సవరణ ప్రక్రియకు ప్రతి ఓటరు సహకరించాలని భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు అంకూరి నర్సింహా, జిల్లా అధ్యక్షులు బాకీ నర్సింహా పిలుపునిచ్చారు. దేవరకొండ పట్టణంలోని తిరుమల తిరుపతి దేవస్థానం కల్యాణమండపంలో గురువారం చిత్రం ఉదయ్ ఆధ్వర్యంలో ఎస్సీ మోర్చా ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. అనంతరం పట్టణంలోని ఒక పోలింగ్ కేంద్రం పరిధిలో గుండాల అంజయ్య, చిత్రం ఉదయ్‌తో కలిసి ముత్యాలమ్మ బజార్, సంతోషిమాత కాలనీల్లో ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలుసుకున్నారు. సమగ్ర ఓటరు సవరణ సర్వేలో భాగంగా గృహ గణన దరఖాస్తు పత్రాలను పంపిణీ చేసి, వాటిని సక్రమంగా నింపి అందించాలని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అంకూరి నర్సింహా, బాకీ నర్సింహా మాట్లాడుతూ, ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమం దేశవ్యాప్తంగా జరుగుతోందన్నారు. ఈ ప్రక్రియ ద్వారా మరణించిన వారి పేర్లు, ఒకటి కంటే ఎక్కువ చోట్ల నమోదైన ఓట్లను తొలగించి, పూర్తి పారదర్శకతతో ఖచ్చితమైన ఓటరు జాబితా రూపొందించడమే లక్ష్యమని తెలిపారు. ఈ ప్రక్రియపై ఎలాంటి అపోహలు, గందరగోళానికి తావివ్వకుండా ప్రతి ఓటరు బాధ్యతగా పాల్గొని అవసరమైన వివరాలను అందించాలని కోరారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో స్వచ్ఛమైన, పారదర్శకమైన ఓటరు జాబితా కీలకమని పేర్కొన్నారు.



## రైతు ఆశీర్వాద సభకు వస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

### ఏజెన్సీ ప్రాంత ఎస్సి రైతుల సమస్యపై దృష్టి పెట్టండి



షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మెర శ్రీనివాస్ కొత్తగూడెం సింగరేణి ఏరియా హాస్పిటల్ సెంటర్ నుండి గురువారం పత్రిక ప్రకటన విడుదల చేశారు.ఖమ్మం జిల్లా చింతకాని మండలం రైతు ఆశీర్వాద సభకు నేడు రాబోతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తరతరాలుగా సాగు చేస్తున్న ఏజెన్సీ ప్రాంత ఎస్సీ రైతులను అన్ని విధాల ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఏజెన్సీ ప్రాంత భూభాగం ఎస్సీ రైతులు భూము లుండి హక్కు పత్రాలు లేని కారణంగా ఎరువులు,వ్యవసాయానికి పెట్టుబడి సాయం పొందలేక నానా అవస్థలు పడుతున్న ఎస్సీ రైతులను ఆదుకోవాలని ఆదరించాలని కోరారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వంలో ఏజెన్సీ ప్రాంత ఎస్సి రైతులకు మ్యానువల్ పహానిలు తొలగించడం వలన ఎస్సీ రైతులు దిక్కుతోచని దీనస్థితిలోకి నెట్టివేయబడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు.ఏజెన్సీ ప్రాంత ఎస్సీ రైతులకు ఆన్లైన్ ఎరువులు అందక హరిగోశ పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వాలు మారిన పాలకులు మారిన ఏజెన్సీ ప్రాంత ఎస్సీ కులాల బతుకులు మారటం లేదని భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను నోచుకోని దీనస్థితిలోకి నెట్టి వేయబడ్డా ఏజెన్సీ ప్రాంతా ఎస్సీ రైతులను ఆదుకోవాలని కోరారు.స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన 2006 అటవీ హక్కుల చట్టం ఆధారంగా ఏజెన్సీ ప్రాంత ఎస్సీ రైతులకు హక్కు పత్రాలు ఇచ్చి ప్రజా పాలన కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో సగం భూభాగం ఏజెన్సీ ప్రాంత ఎస్సీ రైతుల సమస్యలపై దృష్టిసారించి నేడు ఖమ్మం జిల్లా వేదికగా జరగబోయే రైతు ఆశీర్వాద సభలో ఎస్సీ రైతులకు భరోసా కల్పించాలని బొమ్మెర శ్రీనివాస్ డిమాండ్ చేశారు.



**ఖమ్మం జిల్లా**

9/7/2026 రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జగనాథపురంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారికి ఎమ్మార్పీఎస్ టీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు లంక వెంకటేశ్వర్లు ఎల్ వి ఆర్ దళిత రత్న అవార్డు గ్రహీత ఆధ్వర్యంలో చింతకాని మండలంలో గత ప్రభుత్వం దళిత బంధు ఇవ్వడం జరిగింది చింతకాని మండల 26 గ్రామపంచాయతీలలో కొంతమందికి మూడు లక్షలు నాలుగు లక్షలు ఐదు లక్షల రూపాయలు మిగిలి ఉన్న డబ్బులు వాళ్లు ఏ స్కీము పెట్టుకుంటే ఆ స్కీముకు మిగిలి ఉన్న డబ్బులు వెంటనే మంజూరు చేయాలని రేపు మీటింగ్ కు మన రాష్ట్ర సీఎం శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారు వస్తున్నారు వారికి ఈ విషయం తెలియపరుస్తూ దళిత బంధు మిగిలిన డబ్బులు వెంటనే మంజూరు చేయాలని భట్టి గారికి వినతి పత్రం ఇస్తూ వివరించడం జరిగినది ఈ కార్యక్రమంలో చింతకాని మండల అధ్యక్షులు సింగారపు బాబురావు మాదిగ మండల నాయకులు బాబు మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు గంధం జగజీవన్ రావు మాదిగ ముదిగొండ మండల అధ్యక్షులు కొత్తపల్లి నరసింహ మాదిగ తదితరులు పాల్గొని వినతిపత్రం ఇవ్వటం జరిగినది.

## సైబర్ నేరాల కట్టడికి పోలీసులకు సాంకేతిక శిక్షణ

### డిజిటల్ ఆధారాల సేకరణ, దర్యాప్తు విధానాలపై అధికారులకు అవగాహన


### సైబర్ క్రైమ్ డీఎస్పీ లక్ష్మినారాయణ

**నల్లగొండ,జూలై 9 ( అన్వేషనేత్రం ప్రతినిధి ):**

సైబర్ నేరాల దర్యాప్తులో మరింత సమర్థత సాధించేందుకు దర్యాప్తు అధికారులు, సైబర్ వారియర్స్‌కు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై పోలీసు సిబ్బందికి అవగాహన పెంచడం, బాధితులకు వేగంగా న్యాయం అందించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ ఆదేశాల మేరకు సైబర్ క్రైమ్ డీఎస్పీ లక్ష్మినారాయణ ఆధ్వర్యంలో ఒకరోజు శిక్షణ నిర్వహించారు. జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్ల దర్యాప్తు అధికారులు, సైబర్ వారియర్స్ ఇందులో పాల్గొన్నారు. శిక్షణలో నేరాల నమోదు, దర్యాప్తు, పర్యవేక్షణకు ఉపయోగించే వివిధ డిజిటల్ వేదికలపై అధికారులకు




అవగాహన కల్పించారు. నేరాలు, నేరస్థుల వివరాల అనుసంధాన వ్యవస్థ, జాతీయ సైబర్ నేరాల ఫిర్యాదు వేదిక, సమన్వయ, సహకార వ్యవస్థలు, జాతీయ గూఢచార గ్రిడ్ వంటి సాంకేతిక వేదికల వినియోగంపై వివరించారు.అలాగే ఫిర్యాదుల పరిష్కార విధానం, నగదు పునరుద్ధరణ ప్రక్రియ, రికార్డుల నిర్వహణ, కేసుల పర్యవేక్షణ తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు. సైబర్ నేరాల ఫిర్యాదుల నమోదు, డిజిటల్ ఆధారాల గుర్తింపు, భద్రపరచడం, బ్యాంకింగ్ మోసాల దర్యాప్తు, సాంకేతిక ఆధారాల విశ్లేషణ, నిందితుల గుర్తింపు వంటి అంశాలను నిపుణులు వివరించారు.ఈ సందర్భంగా అదనపు ఎస్పీ రమేష్ మాట్లాడుతూ.. సైబర్ నేరాలు కొత్త రూపాల్లో పెరుగుతున్న నేపథ్యంలో పోలీసు అధికారులు ఎప్పటికప్పుడు సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇటువంటి శిక్షణలు దర్యాప్తులో వేగం, పారదర్శకత, సమర్థతను పెంచుతాయని తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు సైబర్ నేరస్థులపై కఠిన చర్యలు తీసుకోవడంలో ఈ శిక్షణ దోహదపడుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న దర్యాప్తు అధికారులు, సైబర్ వారియర్స్ శిక్షణలోని అంశాలపై సందేహాలను నివృత్తి చేసుకుని, సైబర్ నేరాల దర్యాప్తులో అనుసరించాల్సిన విధానాలపై ప్రాయోగిక అవగాహన పొందారు.



## పాఠశాలల్లో ఎఫ్‌ఆర్‌ఎస్ నమోదు 13 వేలకు పెంచాలి

### గ్యాస్ సిలిండర్ల వినియోగంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు: కలెక్టర్ చంద్రశేఖర్

**నల్లగొండ, జులై 9 ( అన్వేషనేత్రం ప్రతినిధి ) :**

జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఎఫ్ఆర్ఎస్ (ముఖ గుర్తింపు విధానం) నమోదును 13 వేల వరకు పెంచాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆదేశించారు. విద్యార్థుల సంఖ్య 200కు పైగా ఉన్న జెడ్పీ, ఎంపీపీ పాఠశాలలకు రెండు ఎల్పీజీ గ్యాస్ సిలిండర్లు మంజూరు చేస్తామని తెలిపారు.గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మండల విద్యాశాఖ అధికారులతో పీఎం పోషణ్ పథకం, మధ్యాహ్న భోజన పథకం, వంట తోటలు, ఎల్పీజీ కనెక్షన్లు, ఆహార భద్రత, తిథి భోజనం తదితర అంశాలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.పాఠశాలలకు సిలిండర్లు అందించిన తర్వాత వాటిని వినియోగించకుండా నిర్లక్ష్యం చేస్తే సంబంధిత ప్రధానోపాధ్యాయుల నుంచి ఖర్చును వసూలు చేస్తామని కలెక్టర్ హెచ్చరించారు. ఎఫ్ఆర్ఎస్ నమోదును మెరుగుపరిచిన పాఠశాలలకు సిలిండర్ల మంజూరులో ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు.పెండింగ్‌లో ఉన్న ఆధార్ నమోదు ప్రక్రియను ప్రతి పాఠశాలలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఆధార్ నమోదు పరికరాలను సమకూర్చుకుని విద్యార్థుల కొత్త నమోదు, వివరాల సవరణలు చేపట్టాలని సూచించారు. 14 మండలాల్లోని మీ–సేవ కేంద్రాల ద్వారా ఈ ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు.వసతి గృహాల్లోని విద్యార్థులకు ఆధార్ కార్డులు, జనన ధ్రువపత్రాలు జూలైలో అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆధార్ నమోదు ప్రాధాన్యతపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని తెలిపారు.

ప్రతి పాఠశాలలో వంట తోటలు

ప్రతి పాఠశాలలో వంట తోటలు ఏర్పాటు చేసి టమాటా, దొండకాయ, కొత్తిమీర, మునగాకు, కరివేపాకు వంటి కూరగాయలు, ఆకుకూరలు పెంచాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థులను తరగతుల వారీగా వంట తోటల నిర్వహణలో భాగస్వామ్యం చేయాలని తెలిపారు.

ప్రహరీ గోడ ఉన్న పాఠశాలల్లో వంట గదుల నిర్మాణానికి అనువైన స్థలాన్ని గుర్తించి పనులు చేపట్టాలని, అవసరమైతే ప్రత్యేక పథకాల ద్వారా స్థల అభివృద్ధి చేయాలని సూచించారు.

భోజన నాణ్యతపై నిరంతర పర్యవేక్షణ

అన్ని పాఠశాలల్లో ఆహార భద్రత కమిటీలను నవీకరించాలని, కొత్తగా చేరిన సిబ్బందిని కమిటీల్లో చేర్చాలని ఆదేశించారు. మధ్యాహ్న భోజనం నాణ్యత, వంట గది పరిశుభ్రత, నిల్వ సదుపాయాలు, తాగునీటి పరిస్థితులను ఎప్పటికప్పుడు పరిశీలించాలని తెలిపారు.

బియ్యంలో పురుగులు, నాణ్యత లోపాలు గుర్తిస్తే వెంటనే మార్చాలని, నాసిరకం బియ్యాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ వినియోగించరాదని స్పష్టం చేశారు. వంట సిబ్బంది ఆరోగ్య పరీక్షలు నిర్వహించి రక్తపోటు, మధుమేహం తదితర వివరాలను నమోదు చేయాలని సూచించారు.

విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, అత్యవసర పరిస్థితుల్లో సంప్రదించేందుకు సమీప ఆసుపత్రి పేరు, ఫోన్ నంబర్‌ను ప్రధానోపాధ్యాయులు అందుబాటులో ఉంచుకోవాలని చెప్పారు.బీసీ విద్యార్థులకు మంజూరైన 730 ఉపకార వేతనాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బాలికలకు క్యాన్సర్ నివారణ టీకాలపై తల్లిదండ్రులకు అవగాహన



కల్పించాలని సూచించారు. టీకాల వల్ల ఎలాంటి దుష్ప్రభావాలు ఉండవని వివరించి, బాలికలు తప్పనిసరిగా టీకాలు వేయించుకునేలా చూడాలని తెలిపారు.

ప్రతి శుక్రవారం పొడి దినం పాటించాలని కలెక్టర్ ఆదేశించారు.

సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి సుశీందర్ రావు, జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, డీఎం రాంపంతి నాయక్, అదనపు డీఆర్‌డీఓ శ్రవణ్ కుమార్, జిల్లా అధికారులు, మండల విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.





RNI.No. TELTEL/2010/32434
అన్వేషణనేత్రం
ఎడిటర్ : గొల్ల రమేష్
తెలుగు దినపత్రిక

ఆట



# సబలెంకాకు షాకిచ్చిన ఒసాకా

## క్వార్టర్స్‌కు దూసుకెళ్లిన నయోమి ఒసాకా

వింబుల్డన్ 2026 టోర్నమెంట్‌లో పెను సంచలనం నమోదైంది. జపాన్ టెన్నిస్ స్టార్, మాజీ ప్రపంచ నంబర్ వన్ నయోమి ఒసాకా అద్భుత ప్రదర్శనతో అగ్రశ్రేణి క్రీడాకారిణి అరినా సబలెంకాకు షాకిచ్చింది. సెంటర్ కోర్టులో ఆదివారం జరిగిన నాలుగో రౌండ్ పోరులో ఒసాకా 6-2, 7-6(2) తేడాతో సబలెంకాను ఓడించి, తన కెరీర్‌లో తొలిసారి వింబుల్డన్ క్వార్టర్ ఫైనల్స్‌లోకి ప్రవేశించింది. గంటా 28 నిమిషాల పాటు సాగిన ఈ మ్యాచ్‌లో ఒసాకా సంపూర్ణ ఆధిపత్యం ప్రదర్శించింది. దూకుడైన బేస్‌లైన్ ఆటతో తొలి సెట్‌ను 6-2తో సులభంగా గెలుచుకుంది. రెండో సెట్‌లో సబలెంకా గట్టి పోటీ ఇచ్చినప్పటికీ, ఒత్తిడిని సమర్థవంతంగా అధిగమించిన ఒసాకా టైబ్రేక్‌లో విజయం సాధించి మ్యాచ్‌ను కైవసం చేసుకుంది. కాగా, సబలెంకాపై ఎనిమిదేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత ఒసాకాకు ఇదే తొలి విజయం కావడం విశేషం. చివరిసారిగా 2018 యూఎస్ ఓపెన్‌లో ఆమెపై ఒసాకా గెలిచింది. ఈ ఓటమితో సబలెంకా జైత్రయాత్రకు బ్రేక్ పడింది. 2022 యూఎస్ ఓపెన్ నుంచి వరుసగా 14 గ్రాండ్‌స్లామ్ టోర్నీల్లో క్వార్టర్ ఫైనల్‌కు చేరిన ఆమె రికార్డుకు ఇక్కడ తెరపడింది. నాలుగుసార్లు మేజర్ ఛాంపియన్ అయిన ఒసాకా, ఈ విజయంతో తన పునరాగమనాన్ని ఘనంగా చాటుకుంది. ఈ ఏడాది జరిగిన నాలుగు గ్రాండ్‌స్లామ్‌లలోనూ ఆమె రెండో వారానికి (సెకండ్ వీక్) అర్హత సాధించింది. ఈ ఫలితంతో మహిళల సింగిల్స్ విభాగంలో ఈసారి కొత్త ఛాంపియన్ ఆవిర్భవించడం ఖాయమైంది.



# నార్వే చేతిలో బ్రెజిల్ ఘోర పరాజయం

న్యూయార్క్ న్యూజెర్సీలోని ప్రఖ్యాత మెట్‌లైఫ్ స్టేడియం ఒక చారిత్రక ఘట్టానికి, అదే సమయంలో ఫుట్‌బాల్ ప్రపంచంలోనే ఒక మహా విషాదానికి వేదికైంది. ప్రపంచ ఫుట్‌బాల్ చరిత్రలో ఐదుసార్లు వరల్డ్ ఛాంపియన్‌గా నిలిచి, ఎదురులేని శక్తిగా ఎదిగిన బ్రెజిల్ జట్టు, 2026 ఫిఫా వరల్డ్ కప్ రౌండ్ ఆఫ్ 16 మ్యాచ్‌లో అనూహ్యంగా నార్వే చేతిలో 2-1 తేడాతో ఊహించని పరాజయాన్ని మూటగట్టుకుంది. ఈ ఘోర ఓటమితో బ్రెజిల్ ఆరవసారి ప్రపంచ కప్ గెలవాలన్న దశాబ్దాల కలలు శాశ్వతంగా చెదిరిపోయాయి. మ్యాచ్ ముగిసిన వెంటనే మైదానంలో ఆటగాళ్లు కుప్పకూలిపోయారు. గ్యాలరీలో తమ జట్టుకు మద్దతుగా నిలిచిన వేల మంది బ్రెజిల్ అభిమానులు కన్నీరు మున్నీరుగా విలపించారు. మ్యాచ్ ప్రారంభం నుంచే రెండు జట్ల మధ్య తీవ్ర ఆధిపత్య పోరు కనిపించింది. బ్రెజిల్ ఆటగాళ్లు తమదైన చురుకైన శైలిలో దాడులు ప్రారంభించారు. ఆట 13వ నిమిషంలో నార్వే డిఫెండర్ క్రిస్టోఫర్ అజెర్.. బ్రెజిల్ స్ట్రైకర్ మాథ్యూస్ కున్హాను పెనాల్టీ బాక్స్‌లో ఫౌల్ చేయడంతో, వీడియో అసిస్టెంట్ రిఫరీ సమీక్ష తర్వాత బ్రెజిల్‌కు పెనాల్టీ లభించింది. అయితే బ్రూనో గిమారేస్ కొట్టిన ఆ కీలకమైన పెనాల్టీ కిక్‌ను నార్వే సీనియర్ గోల్ కీపర్ ఓర్జన్ నైలాండ్ ఎడమవైపునకు డైవ్ చేసి అత్యద్భుతంగా అడ్డుకున్నాడు. బ్రెజిల్ పదేపదే చేసిన దాడులను నైలాండ్ ఒక ఇనుప గోడలా అడ్డుకుంటూ తొలి అర్ధభాగం ముగిసేసరికి స్కోరు 0-0 వద్ద నిలిచేలా చేశాడు. వినీసియస్ జూనియర్, గాబ్రియేల్ మార్టినెల్లి, రేయాన్ వంటి ప్రపంచ స్థాయి స్ట్రైకర్లు చేసిన అనేక గోల్ ప్రయత్నాలు నైలాండ్ అమోఘమైన ప్రతిభ ముందు విఫలమయ్యాయి. రెండవ అర్ధభాగంలో బ్రెజిల్ సబ్‌స్టిట్యూట్‌గా వచ్చిన యువ కెరటం ఎండ్రిక్, మైదానంలో అడుగుపెట్టిన 52 సెకన్లకే వినీసియస్ జూనియర్ ఇచ్చిన పాస్‌తో ఒక సువర్ణ అవకాశాన్ని చేజార్చుకున్నాడు. ఆ తర్వాత నార్వే స్టార్ స్ట్రైకర్ ఎర్లింగ్ హాలండ్ బ్రెజిల్ రక్షణ వలయాన్ని ఛేదించడం మొదలుపెట్టాడు. 79వ నిమిషంలో సబ్‌స్టిట్యూట్ ఆండ్రియాస్ స్చెలెడెరుప్ అందించిన అద్భుతమైన క్రాస్‌ను హాలండ్ అత్యంత వేగంగా అద్భుతమైన హెడర్ ద్వారా గోల్‌గా మలిచాడు. దీంతో నార్వే 1-0 ఆధిక్యంలోకి వెళ్లింది. బ్రెజిల్ ఆటగాళ్లలో అప్పటికే తీవ్రమైన ఒత్తిడి పెరిగిపోయింది. ఆ ఒత్తిడిని, బ్రెజిల్ డిఫెన్స్ లోపాలను క్యాష్ చేసుకున్న హాలెండ్, 90వ నిమిషంలో బ్రెజిల్ డిఫెండర్ డానిలో కాళ్ల మధ్యలోంచి బంతిని పంపి, గోల్ కీపర్ అలిసన్‌ను ఏమార్చుతూ మరో అద్భుతమైన గోల్ సాధించి స్కోరును 2-0 చేశాడు.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషణనేత్రం
ఎడిటర్ : గొల్ల రమేష్
తెలుగు దినపత్రిక

సినిమా
CINEMA




# రాకాను వదులుకున్న ప్రీతి ముకుందన్

అల్లు అర్జున్ హీరోగా అట్లీ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రం 'రాకా'. భారీ ప్రాజెక్ట్‌గా సిద్ధమవుతోన్న ఈ చిత్రంలో నటించే అవకాశాన్ని ప్రీతి ముకుందన్ వదులుకున్నట్లు గతంలో వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. తాజాగా ఈ విషయంపై అట్లీ స్పందించారు. 'హృదయం మురళి' సినిమా ట్రైలర్ ఈవెంట్‌లో ఆయన మాట్లాడారు. నేను ప్రీతి నటనకు పెద్ద అభిమానిని. నా డ్రీమ్ ప్రాజెక్ట్ 'రాకా'లో ఒక కీలక పాత్ర కోసం మొదట ఆమెనే సంప్రదించాను. అప్పటికే ఆమె బిజీగా ఉండటంతో మాకు డేట్స్ కేటాయించలేక పోయింది. దీంతో ఈ ప్రాజెక్టును ఆమె వదులుకోవాల్సి వచ్చిందని చెప్పారు. ప్రీతి రిజెక్ట్ చేసిన ఈ కీలక పాత్రను మలయాళ నటి ఫెమినా జార్జ్‌కు ఆఫర్ చేసినట్లు అట్లీ స్పష్టం చేశారు. ఆ పాత్రకు సంబంధించిన వివరాలను మాత్రం ప్రస్తుతానికి సస్పెన్స్‌గా ఉంచారు. 'కన్నప్ప'తో ఇండస్ట్రీకి పరిచయమైన ప్రీతి ముకుందన్ ఇటీవల 'బ్లాస్ట్'తో ప్రేక్షకులను అలరించారు. ఇప్పుడు తమిళ రొమాంటిక్ కామెడీ 'హృదయం మురళి'తో పలకరించేందుకు సిద్ధమయ్యారు. జులై 10న విడుదల కానుంది.



# టాక్సిక్ నుంచి తబాహీ వీడియో సాంగ్ విడుదల

యశ్ హీరోగా గీతూ మోహన్ దాస్ దర్శకత్వంలో రానున్న చిత్రం 'టాక్సిక్' ఆగస్టు 26న విడుదల కానుండడంతో చిత్రబృందం ప్రచారం జోరు పెంచింది. ఈ చిత్రంలో యశ్‌కు జోడీగా ఐదుగురు హీరోయిన్‌లు నటించిన విషయం తెలిసిందే. వీరిలో నదియా పాత్రలో కియారా అడ్వాణీ కనిపించనున్నారు. యశ్ - కియారా మధ్య వచ్చే 'తబాహీ' వీడియో సాంగ్‌ను తాజాగా విడుదల చేశారు. గతంలో ఈ పాట పోస్టర్‌తో చిత్రబృందం ఆడియో విడుదల చేసింది. కొన్ని రోజులకే పాట, పోస్టర్‌పై విమర్శలు వచ్చాయి. కియారా కూడా ఈ పాటలోని బోల్డ్ సీన్స్ తగ్గించాలని రిక్వెస్ట్ చేశారంటూ వార్తలు వచ్చాయి. వీటిని ఆమె కొట్టిపారేసినప్పటికీ పాట మాత్రం హాట్ టాపిక్‌గా మారింది. తాజాగా ఈ పాట పూర్తి వీడియోను టీమ్ పంచుకుంది (ఱజీశిజీజీరతి లతిటిగనీ బనీనిణ). ఇప్పటి వరకూ 'టాక్సిక్' నుంచి వచ్చిన అన్ని వీడియోల్లాగే ఇందులోనూ శృంగార సన్నివేశాలు ఉండడం మరోసారి చర్చకు దారితీస్తోంది.

# ఎమోషనల్ రొమాంటిక్ డ్రామా..హృదయ మురళి

కోలీవుడ్ యంగ్ హీరో అథర్వ మురళి, మలయాళ స్టార్ యాక్టర్ ఫహద్ ఫాజిల్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'హృదయం మురళి' . ఆకాష్ భాస్కరన్ దర్శకత్వంలో యూత్ ఫుల్ ఎమోషనల్ అండ్ రొమాంటిక్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ సినిమా ట్రైలర్ తాజాగా విడుదలైంది. ఒక యువకుడి జీవితంలో ఎదురయ్యే వన్-సైడెడ్ లవ్, భావోద్వేగాల చుట్టూ ఈ కథ తిరుగుతుందని ట్రైలర్ చూస్తే అర్థమవుతోంది. జీవితం ముందుకు సాగుతున్నా కొన్ని జ్ఞాపకాలు, భావాలు ఎప్పటికీ చెరిగిపోవనే పాయింట్ తో ఈ చిత్రాన్ని అద్భుతంగా తెరకెక్కించారు. ఈ చిత్రంలో ప్రీతి ముకుందన్, కాయదు లోహర్ కథానాయికలుగా నటిస్తుండగా, స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ థమన్ ఎస్ దాదాపు 22 ఏళ్ల తర్వాత మళ్లీ నటుడిగా కనిపసించడం విశేషం. అంతేకాకుండా ఈ సినిమాకు థమన్ అద్భుతమైన సంగీతాన్ని అందించారు. డాన్ పిక్చర్స్ బ్యానర్‌పై నిర్మితమైన ఈ చిత్రంలో ఫహద్ ఫాజిల్ ఒక పవర్‌ఫుల్ క్యామియో రోల్‌లో కనిపించనున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ ఈ క్రేజీ ప్రాజెక్ట్‌ను తెలుగులో అందిస్తుండగా, జూలై 10న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ప్రస్తుతం విడుదలైన ఈ ట్రైలర్ యూత్‌ను విపరీతంగా ఆకట్టుకుంటూ సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది.




Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434